ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1953 సం॥ ఆగస్టు 23-వ తేదీ, ఆదివారము

కథానిక:

పుట్టుమచ్చ

శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు

శేఖరానికి తండ్రిగారి దగ్గరనుంచి 'అర్జంటుగా బయలుదేరి ఉత్తరం రావటముచేత, ఏమిటో ఇక్కడ ఏదో ఏడుస్తూ గాభరాగా బయలుదేరాడు.

ప్రపుల్ల భర్తతో "ఫ్రెయండ్, రైలు కదులుతూవుంటే ఎక్కాను. తొందరలో సామాను జాగర్తే, దొంగబుంటాను, మీ కనలే నిర్లక్ష్యం, మతిమరుపు జాస్తి. కొడ్డెంగు-సంచిదగర పెట్టుకోండి" అని మరల; "మరచిపోయాను- చేంబుకు కిలుపు పెట్టారా-లేదా? పెంట్ల తీసికి రాండి. ఒక్కదాన్ని ఇంత పెద్దబస్తీలో ఉండటం ఎంతకష్టమో మీకు తెలుసుగానే? అదిగాక చిట్టి మిమ్మల్ని విడిచిపెట్టి ఒక్కక్షణం కూడా వుండలేదు. పొద్దుగూకులు 'నాన్న-నాన్న' అంటు కలవరిస్తుంది. అల్లరి గారిని, మాయగారిని అడిగినానని చెప్పండి. నేను చెప్పినవన్నీ మరచిపోయేరు." అని చెప్పింది.

"నాకేమి ఫరవాలేదు ప్రపుల్లా! నీవుమాత్రం యింట్లో జాగర్తగావుండు. అమ్మాయిని ఎండకు బయటకు తీసుకనిచ్చేవు పొద్దుగూకులు మోటార్లు-రిక్షాలు-సైకిళ్ళు తిరుగుతుంటాయి. అదిగాక ఈ సంవత్సరం ఎండలు విపరీతముగా కాస్తున్నాయి. పిల్లను జాగర్తగావుంచు. పడదెబ్బకు జ్వరాలు వస్తాయి తెలిసిందా?' అని బయలు దేరాడు.

అతను నాంపల్లిస్టేషను చేరుకునేటప్పటికి, నాలుగుగంటలు టయం అయింది. బుక్కింగు ఆఫీసుకు వెళ్లి రెండవతరగతి టిక్కెట్టు కొన్నాడు. చేయిటింగుహాములోకిపోయి కూరుచున్నాడు. 'ఇవాళ బండి గంటన్నర ఆలస్యమండి' అన్నాడు కూలివాడు.

'ఎందుకూ?' అనిఅడిగాడు శేఖరం.

'ఎవరో టెలిఫోను తీగలు తెంపేశారంట!'

అయితే 'వచ్చామురా భగవంతుడా!' అనుకున్నాడు. కాసేపుకూచోగానే విసుగుపుట్టింది శేఖరానికి అదిగాక వుక్కగ, గూడ ఉండటంచేత. ప్లాటుఫారముమీదనన్నా కాస్తవిశ్రాంతిగా తిరుగుదామనిబయటకువచ్చాడు. అటుయిటు షచారుచేస్తున్నాడు. కాసేపు మాట్లాడుకుందామన్నా తెలిసినవారెవరు కనిపించలేదు. ఎంతసేపటికి టయం గడవటంలేదు. నిముషం [illegible] ఉన్నది. 'తండ్రిగారు [illegible] ప్రాణాలు?' అని [illegible] కారణం [illegible] లేదు. 'తల్లికి జబ్బుగా ఉందేమోనని, తల్లెలికి సంబంధం ఏమైనా వచ్చిం దేమో' అనుకున్నాడు. అదే దయి నా ఉంటే 'అండ్రగారు ఉత్తరములో వ్రాయకపోతారా?' అనుకున్నాడు. చేతిగడియారం చూస్తూ అటుయిటు తిరుగుతున్నాడు.

ప్లాటుఫారం అంతజనంతో కిటకిట లాడిపోతుంది. స్త్రీలు, పురుషులు, బాలురు, బాలికలు రిలువారకు ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. రకరకాలమాటలతో, అరుపులతో, కేకలతో స్టేషనంత ఎంతో కోలాహలంగా వుంది.

కొందరుపాను-బీడి-సిగరేటు 'అని', యింక కొందరు 'చాయ- కాఫీ-బిస్కెట్టు 'అని'; వేరొక కొందరు 'దాతు-అరంజి' అని, మరి కొందరు 'గోలుకొండ- ఆంధ్రపత్రిక - ప్రభ' అని అనుస్తున్నారు. ఒంటిగా రైలు వచ్చింది. శేఖరం బండి ఎక్కాడు. కూలివాడు సామాను తెచ్చి పక్కవారి యింట్లో పెట్టాడు.

పడమర కొంచెం మీద వుండటం చేత, పచ్చని పచనాకు వస్తూంది. అందువల్ల శేఖరం విస్తృతంగా 'స్వచ్ఛ' వస్తాడు. అది 'చోరుమని తిరుగుతే ఎండ. కిటికీలో తలపెట్టి అవతలికి చూస్తూఉన్నాడు. అంతలో గంట గణగణ మోగింది. రైలుకూసింది. గార్డు విజిలుతీసి, పచ్చజండా చూపాడు. రైలు ధియంకరంగా అరుస్తూ బయలుదేరింది. అప్పటికి చీకటి పడిపోయింది. పట్నమంతా రంగురంగుల దీపాలతో, ఎంతో అందంగా కనుపడుతోంది. ఎత్తయిన చెట్ల మధ్యనుంచి తెల్లగా కనుపించేమేడలు - తోటలు - ఫలపుష్పాలు ఎంతో అందంగా కనపడుతున్నాయి.

మామిడిచెట్ల కొమ్మలలో నుంచి, 'కోయిల' కూతలు వినిపిస్తున్నాయి. అవి ఎంతో మనోహరంగా వుండటం చేత, శేఖరం వింటున్నాడు. హుస్సేనుసాగరు-దాని పరిసరప్రాంతాలు అ చీకట్లో ఎంతో అందంగా కనపడుతున్నాయి.

అంతా పెద్దపెట్టెలో శేఖరంఒక్కడే ఉండటంచేత, రాత్రంతా ఏ విధంగా గడపాలో తోచక ధియపడుతున్నాడు. 'సికిందరాబాదు స్టేషనులోనన్న ఎవరో ఒకరు కలవకపోతారా?' అనుకున్నాడు.

శేఖరం ఉష్ణాగనియాపట్టభద్రుడు. చేంకులో హెడ్ క్లర్కుగా పనిచేస్తున్నాడు. అతనికి యిరువదిఏడు సంవత్సరముల వయస్సు. ఎత్తు పొడుగు, దానికితగిన లావు చూచేవారికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాడు. మంచి కండపుష్టి - దేహారోగ్యం గలవాడు. ముఖం ఎంతో సంతోషంగా, కళకళలాడుతూ వుంటుంది. శేఖరానిది కష్టపడి పనిచేసే స్వభావం. అబద్ధాలు-ఆక్రమాలు గిట్టవు. కనుక అతను పని చేసేచేంకులో అతణ్ణి ఎంతో గౌరవంగా చూస్తూఉంటారు అందరు.

శేఖరానికి తెలుగు సారస్వతం అంటే ఎంతో ప్రేమ, అభిమానము. ప్రపుల్లకు సంస్కృతాంధ్రాలు రెంటిపై ఎంతో మక్కువ. ఆ యిద్దరు ప్రతినిత్యం ఆ వేళ సారస్వత విషయాలనుగురించి చర్చించుకుంటారు. వాదోపవాదాలు జరుగుతూవుంటవి. చివరకు యిద్దరు ఏకాభిప్రాయానికి వస్తూవుంటారు. 'చిలుక - గోరువంకలవలె' ఆ యిద్దరు దంపతులు ఎంతో ఆనందంగా సంసారం వెళ్ళతీసుకుంటున్నారు. శేఖరం చిన్నతనములో ఎంతో కష్టపడి చదువుకున్నాడు. అందువల్ల బీదవిద్యార్థులయందు అతనికి ఎంతో ప్రేమ. ఎప్పుడూ అతనికి తోచిన సహాయం చేస్తూవుంటాడు.

శేఖరానికి ముగ్గురు తల్లెమ్మ. ఇద్దరు పెళ్ళిళ్ళుజరిగాయి. వారు ఆ తల్లి యింట్లో కులాసగా కాలక్షేపం చేస్తున్నారు. ఇంక ఒక పెళ్లిలుకు పెళ్ళి జరుగలేదు.

తన చిన్నతనంలో కొండికి జరుగక ఎంతో బాధపడుతూ వుండటం శేఖరానికి తెలుసు. అందువల్ల తల్లిని, తండ్రిని 'తనదగ్గిరే వచ్చిఉండమని' ఎంతో బ్రతిమాలాడు. నేను సంపాదిస్తున్న రోజులోరూడ మీరు ఈవిధంగా ఈ పల్లెకొంపలో ఉండి నానాబాధలుపడుతూవుండటము దేనికి నాయన' అనగూడా చెప్పాడు. కాని వారు 'ఆబస్తీలో మేముండలేమురా! బాబు' అన్నారు. 'నేనుండగ మీకేం ఫరవాలేదు లండి. నాన్న' అన్నాడు శేఖరం, 'మేము అక్కడికి రాం నాయన. మా యిద్దరిప్రాణాలు ఈ గడ్డన పోవాల్సిందే. నీవు మధ్యమధ్య వచ్చి మాచివర చూపుండు' అన్నారు' అందువల్ల శేఖరం గత్యంతరంలేక ఊరుకున్నాడు. కాని అతని మనస్సులోమాత్రం ఎంతో బాధగవుంది తల్లిదండ్రులను గురించి. 'ఆ విషయాలే' ఆలోచించుకుంటున్నాడు. అంతలో సికిందరబాదు స్టేషనువచ్చింది. కాఫీతాగివస్తానని బయలుదేరాడు స్టేషనంతా తిరిగి, రైలు బయలుదేరుతూ వుండగ తిరిగివచ్చాడు. తన ఎదురుగా ఉన్న సీటులో ఎవరో స్త్రీ కూరుచొని ఉండటం చూచాడు ఆమె, ఆ లైటు వెలుగులో ఎంతో అందంగా కనిపించింది. 'ఫరవాలేదు ఏదో తోడు దొరికింది ఒక్కడ్డి కాకుండా' అని అనుకున్నాడు. "ఎక్కడికి పోతున్నారు?" అని అడుగుదామనుకున్నాడు. పరాయి ఆడదాన్ని ఆ విధంగ 'ఆడిగితే బాగుంటుందా' అనుకున్నాడు. కాని ఆమెను తాను పూర్వం ఎక్కడో చూచినట్లు అనిపించింది. 'ఎక్కడా?' అని ఆలోచించాడు. "ఎక్కడో, తోచలేదు.

కిటికీలో తలపెట్టి అవతలికి చూస్తూ 'ఎక్కడచూచానా?' అని ఆలోచించాడు. రైలు పొగవాసన విపరీతంగా వస్తూంది. నిప్పురవ్వలు గాలికి ఎగిరి కండ్లలో పడుతున్నాయి. అందువల్ల తెలుగుస్త్రీలా' పలికి తీసుకున్నాడు. తన ఎదురుగా చంద్రబింబంలా మెరిసిపోయే స్త్రీని మళ్ళీ చూచాడు. ఆ మెకు యిరువై అయిదో లేక యిరువై ఆఱో సంవత్సరాలు ఉండవచ్చు నను కున్నాడు. ఏమిటోచక సంచితీశాడు. పత్రిక ఏమైన దొరుకుతుందేమోనని, కాని ఏ పత్రిక దొరుకలేదు. అడివి బాపిరాజుగారి 'నారాయణరావు' దొరికింది. దాని చదువుదామని తేరచాడు. తియ్యబంతోటే 'మానవుడి హృదయం విశాలం కావాలంటే, దేశాటనం చేయటం చాల ముఖ్యం' అని వున్నచోట తాను 'ఎఱ్ఱనీరాతో' అండెరులయిను చేసినది గనుపించింది. దాన్ని చదువుకున్నాడు. 'నిజమే దేశాటనం చాలా అవసరం. 'కూపస్థ మండూకాల్లా ఒకేచోటఉంటే విజ్ఞానం ఏమి అభివృద్ధిఅవుతుంది?' అనుకున్నాడు. తరువాత బాపిరాజుగారి భాష, భావాలు, రచనపద్ధతి, శిల్పకళ మీద వారికున్న అభిమానం మొలకెత్తిన వాటినిగురించి ఆలోచించాడు. అవన్నీ అతనికెంతో ఆనందంకలుగ చేశాయి.

అంతలో ప్రపుల్లతినతో ప్రతినిత్యం అనేమాటలు గుర్తువచ్చాయి. 'నాకు విశ్వనాథవారి నవలలు ఎంతో బాగుంటాయి చదువుటానికి' అని అంటూఉండటం.

'లాకోభిన్నరుచి.' అన్నారు పెద్దలు. 'కనుక ఎవరి అభిరుచులు వారివి' అని సమాధానం చెప్పుకున్నాడు. పుస్తకం మళ్ళీ చదవటం ప్రారంభించాడు. అద్భుతన్నగ ఉండటంచేత సాగలేదు. తలఎత్తి చూస్తూవున్నాడు.

శేఖరానికి ఎదురుగా ఉన్న ఆమె, పడుకోవడానికి వీలుగా ఉండేటట్టు బెడ్డింగును సరిగ్గా సర్దుకుంటూఉంది.

ఆమె నలనిపొడగాంటి సిరోజాల్లో ఉన్న మల్లెపూల వాసనలు అతిన్ని ముగ్ధుణ్ణి చేస్తున్నాయి. ఆ వైపే చూస్తున్నాడు. అతను. ఆమే బంగారు వన్నె శరీరకాంతులు, తళతళ మెరిసిపోతున్నాయి. ఆమెచేతికి ఉన్న బంగారు గాజులు, ఆమె శరీర పొందర్యానికి పాటి రాలేక పోతున్నాయి. ఆమె ముఖంవైపు చూచాడు. అందపైన వాలుకండ్లు-పొడగాంటి కోపైన ముక్కు శింభారువంటి చెవులు విశాలపాల భాగం వాటిపైన రెపరెపలాడే చిన్న ముంగురులు, ఎంతో అందంగ కనపించాయి. 'ఎవరో కలవారి యింటి స్త్రీ' అనుకున్నాడు. మళ్ళీ ఆమెవైపు చూచాడు. ఆమె కుడిముంచేతిపైన 'నల్లగ కొనివడల్పు పుట్టుమచ్చ' కనుపించింది.

ఆ పుట్టుమచ్చను చూచేటప్పటికి తన ప్రియురాలు వచ్చింది. 'నీవ్రియే నేమో' వినపడ్డారు. కాని మరిమిని బాలిన, ముసిమి, పుండటం సహజం అని భావించాడు.

దేవప్రియ పేరు తలచుకో పెప్పటికి చిన్నవారి పంకములన్నీ నుర్రుగాపారాయి. అలిని కళ్లల్లో నీరు నిరిగింది. ఆమె మాస్తూందేమోనని, తన తలకిటికి వైపు తిప్పనున్నాడు.

శేఖరం చిన్నతనంలో బాల్లో మేనమామగారి ఇంట్లో ఉండేవాడు. దేవప్రియ శేఖరం మేనమామగారి యింట్లో ప్రక్కన ఉండే సుబ్రహ్మణ్యంగారి కూతురు. వారు చాలా భాగ్యవంతులు. ఆ వూళ్ళో చాలా పలుకుబడి కలవారు శేఖరం మేనమామగారిపేరు కోళి రామయ్యగారు. ఆయనగారు ఆ వూరి పెద్దహోదాలో వుండేవారు. ఆయనకు పిల్లలు లేకపోవడంచేత, శేఖరాన్ని తన దగ్గిరే ఉంచుకున్నారు. అదిగాక, ఆ రోజుల్లో శేఖరం తండ్రి విశ్వేశ్వరశాస్త్రిగారి పరిస్థితి ఎంతో చెడ్డగ వుండేది. కోళి రామయ్యగారికి సుబ్రహ్మణ్యంగారికి ఎంతో స్నేహం. యిద్దరు ఒకే శాఖవారు. కాస దూరపు బంధువులు. అందువల్ల ఎంతో అన్యోన్యంగా వుండేవారు. అందువల్ల దేవప్రియు, శేఖరం యిద్దరుకూడ ఎంతో స్నేహంగా కలసి మెలసి వుండేవారు. కలిసి ఆడుకుంటేవారు. చదువుకుంటేవారు తిరిగేవారు. అప్పటికి శేఖరానికి పదహారు సంవత్సరాల వయస్సు. దేవప్రియకు పన్నెండు సంవత్సరాలు.

సుబ్రహ్మణ్యంగారిచేలు ఆవూరికిదగ్గరలో వుండేవి. ఇద్దరు పిల్లలు పోయి ఆ చేల్లో పెసరకాయలు, దొసకాయలు, సజ్జకంకులు తెచ్చుకొని వాటితో ఆడుకొనేవారు. దేవప్రియ తల్లి కామాక్షమ్మగారు ఆ యిద్దరి పిల్లల ఆటలుచూచి ఎంతో సంతోషించేది. నవ్వుతూ శేఖరం, మామగారితో, 'మా దేవప్రియను శేఖరానికి యిస్తాం చేసుకోండి' అని అంటూ ఉండేది. వారు మావంటి బీదవారికి మీ పిల్లను యిస్తారా! ఏ మహారాజుకో యిస్తారు. అని అంటూ ఉండేవారు. ఇంతకన్న గొప్ప సంబంధం లేస్తారూలే అంటూ వుండేది ఆమె. క్రమంగా దేవప్రియ శేఖరరం ఒకర్ని ఒకరు ఎంతో ప్రేమించుకున్నారు. ఆ వూళ్ళో వారు ఎవరన్నా నవ్వుతూ 'దేవప్రియ శేఖరం భార్య అంటూ వుండేవారు'. "ఆమె ఏడ్చేద" శేఖరం ఓదార్చుతు వుండేవాడు.

ఆ యిద్దరు బాల్యమంతా అవిధంగ గడిపారు. తరువాతి శేఖరం బస్తీ చదువుకుపోయాడు. కొంతకాలానికి దేవప్రియ వివాహం చేయాలని తండ్రి నిశ్చయించుకొని, కోళి రామయ్యగారితో 'సంబంధం ఎక్కడన్నవుంటే' చూడమన్నారు. ఆయనగారు 'మా శేఖరానికివ్వండి, బస్తీలల్లో చదువుతున్నాడు.' అన్నాడు. కానివారు యిష్టపడలేదు. ఆమె వివాహంజరిగి పోయింది. తరువాతి కొంతకాలానికి కోళి రామయ్యగారు చనిపోయారు. ఇక శేఖరానికి ఆవూరుపోవలసిన అవసరమే తీరిపోయింది.

దేవప్రియ అందచందాలు శేఖరం హృదయంలో హత్తుక పోయాయి. ముఖ్యంగా ఆమె 'వాళ్లమీదుపచేశాడ మెడలో వేసిన పూలదండను, అప్పుడు తన వైపు చూచిన చూపులను మాత్రం' మరచిపోలేదు. అవన్నీ మళ్ళీ తలంపుకు వచ్చేటప్పటికి అతనిహృదయం ఎంతో బాధపడింది. కండ్ల వెంట నీరుకారడం ప్రారంభించింది. దస్తీతో తుడుచుకున్నాడు. మరల లోపలికి చూచాడు.

ఆ వల్లని పుట్టుమచ్చ ఆదీపపుకాంతిలో ఆలాగే మెరిసిపోతోంది. చిన్నతనంలో దేవప్రియ పుట్టుమచ్చను తాను ఎప్పుడూ ముద్దుపెట్టుకోవటం, ఆమె 'నీకు ఎప్పుడు యిదేపనా?' అంటూ ఉండటం గుర్తువచ్చింది. అఘట్టాలన్నీ తలంపుకు వచ్చేటప్పటికి, అతని హృదయం ఆనందంతో పుప్పొంగిపోయింది.

మళ్ళీ పుట్టుమచ్చ వైపు చూచాడు. సందేహం లేదు. 'దేవప్రియే' అని నిశ్చయించుకున్నాడు. పదిహేనుసంవత్సరాలక్రితం జరిగిపోయిన చరిత్ర, అందులో చిన్నవాటి చరిత్ర గుర్తు వచ్చేప్పటికి అతనిహృదయం ఎంతో కల్లోలపడ జొచ్చింది. ఆ రోజుల్లో దేవప్రియ సన్నగ పొడుగ్గా ఉండేది. ఎర్రటి పరికిణి, పచ్చటి జాకెటు తొడుక్కు వేది. పిల్లనిపెంట్రుకలు, అందమైనకళ్లు, పాలుగారే బుగ్గలు, ఎంతో నవ్వుతూవుండేది. 'ఆ బాలిక లన్ని ఈమెలో ఉన్నాయి. సందేహం లేదు. దేవప్రియే' అనుకున్నాడు.

"ఎక్కడిదాకనండీ! ప్రయాణం"? అని అడిగాడు.

"రామాపురం వెళ్ళుతున్నాను. మా నాన్నగారికి జబ్బుగావుంది. పంటనే రమ్మ"ని వుత్తరంవ్రాశారు. అని మరల, "తమరు ఎంతవరకు?" అని అడిగింది.

నేను రంగాపురం వెళ్లుతున్నాను. కాని "మా నాయనగారి పేరేమిటి?"

"సుబ్రహ్మణ్యంగారండి!"

"నీ పేరు?"

"దేవప్రియ."

"ఓ! నువ్వేనా దేవప్రియా!"

"నీవా! శేఖరం!!"

"నేనే ఇందాకటినుంచి చూస్తూవున్నాను. నీవు ఆవుపో కోలా"వని.

"ఎంతకాలానికి కనపడావు శేఖరా? మాటబుంటతో వుంటే నువ్వుపట్టలేక పోయాను. ఏమంచు శేఖరం" అంది, మరల "ఇంకా అక్కడే చదువుతున్నావేం నా దగ్గరికిరా; నిన్ను పరాయి దాన్ని చేశావా?" అని అన్నది.

శేఖరం పెళ్లిటానికి సంకోచించాడు.

"ఈలాపచ్చి నా దగ్గర మాచోకేరి" అంటూ ఆమె అతని చెయి పట్టుకొని తనదగ్గిర కూచోబెట్టుకుంది.

శేఖరం ఆ సందిగ్ధ సముద్రములో మునిగి తేలుతున్నాడు. తన అదృష్టానికి తాను మురిసిపోతున్నాడు. 'కల కాదుగదా?' అనుకున్నాడు. అంతలో దేవప్రియ తన పంచిలోఉన్న 'ఫ్లాసుకు' తీసి కాఫీ గాసులోపోసి "త్రాగు శేఖరం అని నోటికి" అందించింది.

"ఇప్పుడే తాగాను వద్దులే"

"అలా కాదు తాగు" అంది. అతను తాగాడు.

మళ్ళీ పుట్టుమచ్చ కనుపించింది. దానిమీద చేయివేసి శేఖరం నిమిరాడు.

"ఎన్నాళ్లకు కలుసుకున్నాం శేఖర్?" అంది దీనంగా దేవప్రియ.

"నిజమే! ఎంతో కాలమైపోయింది."

"అబ్బ ఎంతో అదృష్టవంతులం శేఖర్! నువు?"

"బ్రాను!"

"శేఖర్ నీ కోసమని ఎంత బాధపడ్డా ననుకున్నావు. ఎన్ని పువ్వాసాలు చేశాననుకున్నావు. ఆ సంగతులన్ని తెలుచుకుంటే నా గుండె పగిలిపోతుంది. నా పెళ్ళిలగ్నం పెట్టారు. 'ఆ సంబంధం నేను చేసుకోను' అని చెప్పాను. 'శేఖరాన్నితప్ప యింకెవరిని చేసుకు నేదిలేదు' అన్నాను. మా అమ్మ నాన్న ఎంతో కొప్పడ్డారు. "ఆ దరిద్రుడ్డిని చేసుకొని ఏం సుఖపడతావు? నీకు ముష్టిఎత్తుతోవాలని వుందా?" అని అడిగారు. మా మామయ్యగారే, 'నాకు యిదంతా నేర్పారని' అయన్ను తిట్టారు, కోటిపోయారు. అయనగారు 'నాకేమి తెలియదుబాబు!' అని ఎంతో చెప్పాడు. 'ఇదంతా నీవుగాక యింకెవరు చేస్తున్నారు? అంతా నీవే చెప్పావు.' అని మా నాన్న అడ్డమైనమాటలు అన్నాడు. "మా నాన్నగారికోపం నీకు తెలుసు కదా?"

"ఆ"

"దాంతరువాత నేను ఒకనాడు కృష్ణలోపడి చచ్చిపోదామని పోయినాను. మీ మామయ్యగారు అక్కడే వున్నారు. "ఏంతల్లీ! నీమీలంగా నా కొంప ముంచుతావా? నా మాటవిను. మీ నాన్నగారు కట్టిన సంబంధం చేసుకో. వారు చాల భాగ్యవంతులు. పట్నంలో సుఖంగా వుండవచ్చు. శేఖరం దరిద్రుడు. ఖాడివల్ల నీకేం సుఖం చెప్పావ్?" అన్నాడు.

"బాబాయిగారు! మీరు కూడ శేఖరం దరిద్రుడనే అంటున్నారా?" అన్నాను ఏడుస్తూ.

"కాదమ్మా! నా మాటవిను. నీ కడుపున పుడతాను." అన్నాడు ఎంతో బతిమాలుతు.

"నేను ఏంచేసిన మీ మామయ్యగారిని వ్యధగా బాధపెడతారు. అందువల్ల మాట్లాడకుండ ఇంటికి వెళ్ళిపోయాను. తరువాత పెండ్లి జరిగిపోయింది. పెండ్లిలో నేను సంతోషంగావుండలేదు. నన్ను నలుగురు నాలుగుమాటలన్నారు. ఎవరిని నేను లెక్కచెయ్యలేదు. మూట్లాడకుండ వూరుకున్నాను. అవాటినుంచీ 'నీ చిన్నబాటి రూపాన్ని మనస్సులో పెట్టుకొని పూజిస్తున్నాను.' ఎన్నటికయిన కలవకపోతావా? అనుకున్నాను. ఆ ఆశతోనే జీవిస్తున్నాను. మా తల్లిదండ్రులు నా జీవితాన్ని నాశనం చేశారు. నా బ్రతుకంత 'అడవి కాసిన వన్నెలయిపోయింది. నాకు ఈ ప్రపంచంపైన రోతపుట్టింది" అని ఏడుస్తూ చెప్పింది.

శేఖరం దేవప్రియచేయి తనచేతిలోకి తీసుకున్నాడు. అతనిచేయి వణకిపోతోంది. ఆ పుట్టుమచ్చను ముద్దుపెట్టుకున్నాడు. అతనికెంతో ఆనందంకలిగింది. ఆ చేయిని తన హృదయానికి ఆనించుకున్నాడు. ఎంతో సంతోషం కలిగింది. తృప్తికలిగింది. ఏవో దివ్యలోకాల్లో విహరిస్తున్నట్లుతోచింది.

"ఇప్పుడు ఎంతో పెద్దవాడివయ్యావు శేఖర్! ఎంతఎత్తు పెరిగావు. మనం చిన్నతనంలో ఎంతకులాసాగా ఆడుకున్నామో జ్ఞాపకముందా? నీవు నా భార్యవు' అని చెపుతూ, మా మెరపచేలో 'నాకు బంతి పూలదండ వేశావు' గుర్తుందా?"

"ఆ"

"నేను ఏడిచాను. నీవు సముదాయించావు. మళ్ళీ దండవయ్యమన్నావు నేను వెయ్యలేదు. నీవు నన్ను కొప్పడ్డావు. నేను కిలకిల నవ్వుతూ దండ వేశాను. తరువాతి యిద్దరం, ఒకరి చెయ్యి ఒకరంపట్టుకొని కృష్ణానది దగ్గరికి వెళ్ళాం తెలుసా?"

"నిజమే"

"నీవు ఏటిలోపడ్డావు. ఈతకొట్టావు నదిలో మునుగుతూ నా ముఖంనిండ

(8 వ పేజీ చూడుడు)

పెన్సిల్ వేనియా మహిళావైద్య కళాశాలలో పట్టాలు పుచ్చుకున్న యువతులు: (ఎడమనుంచి) డాక్టరు ఆనందాబాయ్‌జోషీ (బొంబాయి), డాక్టర్ కై ఓకానీ (జపాన్) డాక్టర్ చబీత్ ఇస్‌లాంచూలీ (సిరియా).

ప్రజాసభలో ఆంధ్రరాష్ట్ర బిల్లు

ప్రాథమిక చర్చలో కన్నడ, త[illegible]

ఒరియా నాయకుల వింత వైఖరులు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఆంధ్రరాష్ట్రనిర్మాణ బిల్లుపైన నిన్న మధ్యాహ్నంతో ప్రథమచర్చ ముగిసింది— ఇవ్వాళ ఉదయం డా॥ కట్టు చర్చకు సమాధానమివ్వాలని నిర్ణయించారు.

రాష్ట్ర అవధులు - సరిహద్దు సంఘం జనవాక్యనిర్ధారణ సూచన

చర్చ బాబాపు 17 గంటలు జరిగింది; 59 మంది సభ్యులు, డా॥ కట్టు తోసహా, చర్చలో పాల్గొన్నారు. చర్చలు ఏ ఉద్దేశ్యంతో పొగినా, చర్చలధోరణి ఎలాఉన్నా, అసలు బిల్లుయొక్క ఆశయాలు అవధులు డా॥ కట్టుచేసిన ప్రథమ ప్రసంగంలో స్పష్టంచేయబడినాయి. ముందు నూతన రాష్ట్రంయొక్క పరిమితిని గురించి, దాని ఎల్లలను గురించి హోంమంత్రి ఇలాఅన్నారు: "శ్రీ బాంచూ మూదన ప్రకారం ముందుగా ఆంధ్రరాష్ట్రంలో చేరేది 11 జిల్లాలు మూడు తాలూకాలు మాత్రమే. వస్తున్న సవరణల ధోరణినిచూస్తే, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకు ఖంగారుపుట్టించేటట్లు, తీరని పరిశీలన విచారణలకు అంకురార్పణ చేసేటట్లు కనపడుతున్నాయి. ప్రభుత్వంమాత్రం ప్రస్తుతానికి ఈ రాష్ట్రాన్ని ఈవిధంగానుఏర్పాటుచేసి, చిన్న, చిన్న సరిహద్దు సమస్యలను పరిష్కరించటానికిగాను ఏర్పాటుచేయ నిశ్చయించింది. అంటే వాలుగుగ్రామాలు ఇటు, వాలుగు గ్రామాలు అటుమార్చటానికి సంబంధించినపని- కేవలంప్రభుత్వపు ఉత్తరువులతో జరిగిపోయేపని మాత్రమే, దానిపైన ఈ సభవారు చర్చించాల్సినంత పెద్దపనికాదు."

నిజలింగప్పగారి వితండవాదం

శ్రీ కొత్తరఘురామయ్య, ప్రస్తుతం ఏర్పాటవుతున్న ఆంధ్రరాష్ట్రం ప్రధానమంత్రి ప్రకటించిన "నిర్వివాద ప్రాంతాల"తో ఏర్పాటవటంలేదని, నిర్వివాద ఆంధ్ర ప్రాంతాలు తెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు, సేలం జిల్లాలలో ఉన్నవని వాదించారు. శ్రీ నిజలింగప్ప బళ్ళారిజిల్లా అంతా కన్నడ ప్రాంతమని వాదించారు. అయితే బళ్ళారితాలూకాలో జనవాక్యం తీసుకోవాలని ఆంధ్రులు చేసే ప్రయత్నానికి ఎందుకు ఒప్పుకోరని శ్రీ పెద్దిలక్ష్మయ్య ప్రశ్నించగా, జనవాక్యం తీసుకోటం దేశీయవ్యవహారాల్లో ఉండదని, అలా జనవాక్యాలు తీసుకోటం మొదలు పెట్టితే వందల్లాది ద్విభాషా ప్రాంతాల్లో అంతులేని కల్లోలం పుట్టుందని శ్రీ నిజలింగప్ప భావం. బళ్ళారి తీసుకొని కోలారు జిల్లాను ఆంధ్ర రాష్ట్రానికిస్తారా అనిఒక సభ్యుడు అడగగా, ప్రస్తుతపు బిల్లు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, మైసూరు రాష్ట్రాన్ని పెంచటానికి మాత్రమే ఉద్దేశింపబడింది కాబట్టి, కోలారును మైసూరునుంచి తగ్గించే బిలులేదన్నారు శ్రీ నిజలింగప్ప. దక్షిణ కనరాజిల్లాను పనిలోపని, మైసూరులో కలిపి వేయాలని కూడా వీరు వాదించారు. మైసూరురాష్ట్రాన్ని పెంచమంటే అది కాదని, న్యాయసూత్రాల్ని తమకు అనుకూలంగా నిజలింగప్పగారు అన్యాయం చేసుకోరాదని, శ్రీ కె. యస్. రాఘవాచారి ఆక్షేపించారు. అసలు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంలో అన్నీ విఘ్నాలేకనవస్తున్నాయని, బళ్ళారితాలూకాను, తుంగభద్ర ప్రాజెక్టునులాక్కుని మైసూరు విఘ్నం కల్పిస్తోందని, మద్రాసును లాక్కొని తమిళులు విఘ్నం కల్పిస్తున్నారని, ఆస్తి అప్పులలో న్యాయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం విఘ్నం కల్పిస్తోందని శ్రీ బి. యస్, మూర్తి అన్నారు. పండేళ్ల క్రింద మద్రాసు కేవలం తెలుగుపట్నమని, పండేళ్ల తర్వాతే అది తిరిగి తెలుగువారి పట్నంకాగలదని శ్రీ మూర్తి ఆశించారు. ఫరవాలేదు, మీకు హైదరాబాదువస్తుందని శ్రీ ఆనందకుమార్ ఊరడించారు. శ్రీ పంతియార్ ఆశలో ముదరాసు ఉన్నంత కాలం అది ఆంధ్రులకు వెళ్లవక్కరేదని పంతియార్ గారి భావం అయి ఉంటుందని ఇంతకూ తెలుగువారికి మద్రాసులో హక్కు లేకుండా చేయు ఖండించి శ్రీ మూర్తి అనగా, "పండేళ్ల తరువాత వచ్చేస్తుందిగా!" అని డా॥ కట్టూరుపక్కరించారు.

ఒరియానాయకుని ధోరణి

శ్రీ రాజేంద్ర నారాయణ సింగ్ దేవ్, శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలలో ఒరియా ప్రాంతం లేకుండా ఉన్నదని, వాటిని వెంటనే ఒరిస్సాలో చేర్చకపోవటం అన్యాయమని అన్నారు. తమిళ సభ్యులు చిత్తూరు జిల్లాలోని తమిళ ప్రాంతాలకోసం, కర్నాటక సభ్యులు అనంతపురంలోని కన్నడప్రాంతాలకోసం పూర్తిబళ్ళారి జిల్లాకోసంవాదించారు. కొత్తగా వచ్చిన రాయలసీమ ఆంధ్ర సభ్యుడు శ్రీగాదిలింగన్నగౌడ్, ఆదోని ఆలూరు, రాయదుర్గం తాలూకాల్లో ఉన్న కన్నడ గ్రామాలు త్వరలో కర్నాటకంలో చేరాలని ఆశించారు. రాంచి సభ్యుడు శ్రీ జయపాల్ సింగ్ బీహార్ ఒరిస్సా

(8-వ పేజీ చూడుడు)

రెండుమహానగరాలు

అమ్మకమునకు సిద్ధముగా నున్నది!

మూలం: చార్లెస్ డికెన్సు

అది ఒక వైభవోజ్వల మహాయుగం—వల్లకాటి అధ్వాన్నశకం; వెల్లివిరిసిన విజ్ఞానం—బ్రహ్మజెముడులా అజ్ఞానం; ఆశాకుసుమాలు పుష్పించిన ఆమధుర వసంతం — నైరాశ్యపు చలిగుబుళ్లు యీచుకున్న శిశిరాస్యం; సర్వసంపత్సమృద్ధి—సర్వతోముఖ క్షామం; సూక్ష్మంగా చెప్పాలంటే—నేటి పరిస్థితికి నకలుగా వుండి నాటి పరిస్థితి.

అలాంటి కల్లోలదినాలలో లండన్ పారిస్ నగరాలను రెంటినీ పెనవేసుకుని సాగిన ప్రణయబలిదాన గాథ! ఆంగ్ల నవలా ప్రపంచ నిర్మాత చార్లెస్ డికెన్సు ప్రతిభా సంపత్తులు వెల్లివిరిసిపోయిన "టేల్ ఆఫ్ టూ సిటీస్" అనే 'క్లాసికల్' నవలకు అనువాదం.

అనువాదకులు:

శ్రీ తెన్నేటి సూరి

ఆంధ్ర పచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వెలువడిన ఈ రచనను యిప్పుడు గ్రంథరూపంలో అందజేస్తున్నాం.

వెల: రు. 3/-లు. పోస్టుఖర్చు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1

మీ చర్మమునకు శోభ చేకూర్చ

ప్రజాసభలో ఆంధ్రరాష్ట్రబిల్లు

(7 వ పేజీ తరువాయి)

బెంగాల్‌లో ఉన్న పారిశ్రామిక ప్రాంతాన్నంతా "ఝార్ ఖండ్"అనే పేరుతో రాష్ట్రంగా చేయాలని, ఇది భాషాంధ్రరాష్ట్రం కాదని, పరిపాలనా సౌలభ్యం ఒకటే ప్రాంతమాతుందని వాదించారు. ఆ రాష్ట్రంలో పశ్చిమ బెంగాల్‌నంతా కలుపుకొనుని ఆర్థిక ఉపమంత్రి ఎ. సి. గుహగారు త్రిజయ పాల్ సింగుకు సూచించారు - ఝార్ ఖండ్ అంటే బొగ్గు రాష్ట్రమని డా॥ కట్టుభోపం, ఆంధ్రులకు సంతోషపూర్వకంగా వీడ్కోలిస్తామని శ్రీ అబ్రాహాంలింగం ప్రకటించుతూ, తమిళనాడులో 85 లక్షల ఆంధ్రులున్నారని, శ్రీయుతులు రామస్వామి రెడ్డియార్, కుమారస్వామిరాజా లాంటి తెలుగు ప్రముఖులుకూడా ఉన్నారని తెలియజేశారు. ఆ తెలుగువారు తమిళనాడుకు ఎంతో సేవచేశారని, వారికి వీడ్కోలివ్వవద్దని శ్రీ కె. పి. రెడ్డి జబాబిచ్చారు. ప్రతి తెలుగు సభ్యుడు, భారత ప్రభుత్వం వాంయా నివేదికను చిన్నచూపుచూసి, మిశ్రా నివేదికను వెంటనే ఆమోదించటం ఆక్షేపణీయమన్నారు, శ్రీమిశ్రా బళ్లారినుంచి తెలుగువారు వెళ్లిటం అనుమానాస్పద చర్య అన్నారు. దీనికి సమాధానంగా, హోంశాఖామంత్రి సభ్యుల్లెవ్వరూ శ్రీ వాంచూను గాని, శ్రీ మిశ్రాను గాని అనుమానాస్పదులుగా చూడరాదని కోరారు. తమిళ సభ్యులు, ఆంధ్ర సభ్యులు తమతమ వాదాల్ని ఋజువు చేసుకోటానికి వాంచూ నివేదిక నే ఆధారం చేసుకున్నారు. శ్రీ వాంచూ ప్రతిసభ్యునికి ఉపకరించాడు!

హైదరాబాదు విభజన

నిన్న మాటలాడిన హైదరాబాదు సభ్యుడు శ్రీ రాఘవేంద్రరావు కవాక్ (మహారాష్ట్రి), హైదరాబాదు రాష్ట్రంలో తెలంగాణా మాత్రమే బాగా అభివృద్ధి చెందుతున్నదని, హైదరాబాదు మహారాష్ట్రులకు సత్వరమే బృహన్మహా రాష్ట్రంలో చేరటం శ్రేయస్కరమని, కాబట్టి హైదరాబాదును వెంటనే విభజించి వేయటం దేశ శ్రేయస్సు దృష్ట్యా అవసరమని, అలా చేసే ప్రస్తుత రాజప్రముఖ్ చేస్తున్న తప్పులు కటుపడిపోతాయనిఅన్నారు. ఈ మధ్య నైజాం ప్రకటించిన "పరిపాలనునుంచి రాజప్రముఖ్ వరకు" [illegible] భాగాల్ని శ్రీదివాన్, [illegible] తమ ప్రస్తావాల్లో [illegible] డా॥ జె. సూర్య నారాణావస్యక [illegible] వాటి వలన [illegible]

[illegible] పడమేగాక, [illegible]-ఆర్థిక స్తోమతు అభ్యుదయ [illegible] అప్పుల పంపకాన్ని గురించి డా॥ కట్టు ముందుగా తె వివరించారు. తర్వాత ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ కూడా మాట్లాడుతూ ఆదేశ్యక్షం వెల్లడించారు—ధాన్యం, ఎరువుల నిలవలను విభజనానాడు కేంద్రం స్వాధీనం చేసుకొని, మద్రాసు ప్రభుత్వానికి ఆ నిలవలలోంచి ఏ మేరవాఇస్తే దాని విలువను వారికిస్తున్న "అడ్వాన్సు"ల నుంచి మినహాయించుకుంటామని, ఆంధ్ర సైమారు రాష్ట్రాలకు ఇచ్చే ధాన్యం, ఎరువులను "అమ్మకం" పద్ధతి పై ఇస్తామని శ్రీదేశముఖ్ అన్నారు. ఇద్దరు మంత్రులూ, ఆంధ్రరాష్ట్రానికి కేంద్ర సహాయం లభించగలదని సూచించారు. ఆర్థిక విచారణ సంఘం కావాలని శ్రీయుతులు రామచంద్రారెడ్డి, రిఖురామయ్య, సుందరం, డా॥ రామారావు, యస్. వి. యల్. నరసింహం, రామయ్యచౌదరి, విశ్వనాథరెడ్డి, లక్ష్మయ్య రాజగోపాలరావు, కడియాల గోపాలరావు, కందాళసుబ్రహ్మణ్యం సూచించారు.

తమిళుల వాదం

ఆంధ్రప్రాంతానికి మద్రాసు ప్రభుత్వం ఎట్టి అన్యాయమూ చేయలేదని, పైగా రాయలసీమ కరువుకు ఎంతో ఖర్చుఅయిందని తమిళ సభ్యులు లెక్కలు చూపారు. తమిళ నాడుకు అన్యాయం జరిగినట్లుకూడా భావింపబడ్డే, ఆర్థిక విచారణ సంఘంవల్ల తమిళులకు చాలా మేలుకలుగుతుందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. ఈ ఆర్థిక విషయాలపై చర్చ చాలా రసవత్తరంగా పడిచింది. తమిళ సభ్యుడు శ్రీ వి. పి. బేకర్, దేశిభాషాతత్త్వం వచ్చి ఆరేళ్లు మాత్రమేనని, ఆంధ్రదేశానికి అన్యాయాలు జరిగిఉంటే అవి బ్రిటిషువారు చేశారని, తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి పెద్ద పెద్ద కార్యక్రమాలు ఎక్కువ కావలం తీసుకుని నిర్మాణాలు ప్రారంభించటంలో ఆంధ్రదేశంలో తుంగభద్ర, నుచ్ ఖండ్ మాత్రమే సాగటానికి వీలైందనీ, తమిళ నాడులో మాత్రం ఏమంత పెద్దగా అభివృద్ధి సాగలేదని అంటూ, తమ మాటలు అంటున్నప్పుడు మద్రాసుప్రభుత్వాన్ని విమర్శించే శ్రీ రఘురామయ్య పథిలో లేకుండా పోయారే అని విచారించారు.

ఒకరు: ఇదిగో-రఘురామయ్యగారు వస్తున్నారు.

శ్రీ వంకటామన్ : పిశాచాన్ని తల్చుకో! అది వచ్చేస్తుంది!

శ్రీ వి. బేకర్ : ఆంధ్రులు రఘురామయ్య చెప్పినట్లు, పెదవారు కోరు వారిని ఎవ్వరూ దివాలా తీయించటం లేదు.

శ్రీ రఘురామయ్య : ఎక్కువ కాలం తీసుకుని నడుస్తుండే కార్యక్రమంగా, కొన్నాళ్లే ఉంటామన్నా, అది రాజకీయంగా శాశ్వతి నివాసమవుతుందని తమిళులు భయపడ్డారని-ఇలా ఆంధ్ర తమిళుల మధ్య శీతల్రం తగాదాలు రేపుతున్నదని - పైగా తమిళులనేత పరిహారం యిస్తున్నదని డా॥ ఆర్కాట్ కృష్ణస్వామి విమర్శించారు.

శ్రీ వి. బేకర్ : మీకు మైకా పరిశ్రమఉంది - ఇంకా అనేక పరిశ్రమలున్నాయి. మద్రాసు ప్రభుత్వం మిమ్మల్ని చేసిన అన్యాయం మేముండే? కృష్ణా గోదావరి ఆనకట్టలున్నాయి. అని కట్టేనప్పుడు రూ. 5 కోట్లయినా, నేను రూ. 50 కోట్లవుతవి.

శ్రీ రఘురామయ్య : అదొక సర్కస వాదనేనా?

శ్రీ వి. బేకర్ : ఎందుకు కాదు? మీకు ఆదాయమిచ్చే వనరులున్నాయి. పైగా ఇంతవరకూ మద్రాసును పాలిస్తున్నవారంతా ఆంధ్రులే. పానగల్, బొబ్బిలి - అతర్వాతి శ్రీ ప్రకాశం రెవన్యూమంత్రిగా వచ్చారు - వారు మీకు ఎంతో చేసిఉంటారు. వారితో పాటు విశ్వనాథంగారున్నారు. తిరిగి శ్రీ ప్రకాశం ముఖ్యమంత్రి అయ్యారు. చివరకు రాజాజీ మంత్రి వర్గంలో తెలుగు మంత్రులున్నారు. ఆంధ్రులకు అన్యాయం మేలా జరుగుతుంది? నేను అరవైఏళ్లు దాటిన వాడిని నాకు తెలుసు.

ఈ విధంగా చర్చ సాగింది. మద్రాసు రాష్ట్రంలో ఈ ముగ్గు జరిగిన ఖర్చుకంతా శ్రీ గోపాలరెడ్డి బాధ్యులని శ్రీ వెంకటరామన్ అంటే, "కాదు-శ్రీ భక్తవత్సలం ఏమి ఖర్చులు పెట్టాడో భగవానునికి ఎరుక" అని శ్రీ రఘురామయ్య సమాధానం. (అప్పుడు శ్రీ భక్తవత్సలం ప్రేక్షక గ్యాలరీలో ఉన్నారు.) తుంగభద్ర ప్రాజెక్టుపై జరిగిన ఖర్చులో మైనూరు కూడా భాగం పుచ్చుకోవాలని శ్రీ యుతులు రఘురామయ్య, విశ్వనాథరెడ్డి వాదించారు. తుంగభద్ర విద్యుచ్ఛక్తి ప్రసార ప్రాంతంలో చిత్తూరును చేర్చాలని శ్రీ విశ్వనాథరెడ్డి కోరారు. తుంగభద్ర ప్రాజెక్టువల్ల మైసూరు ప్రకటించిన అభిప్రాయాలు సహేతుకంగా లేవని, అది ఆంధ్రదేశాభివృద్ధికి ఏర్పాటయిందని డా॥ కట్టు అన్నారు.

శ్రీ నిజలింగప్ప:- కన్నడ ప్రాంతాభివృద్ధికి కూడాను.

శ్రీ టి. యస్. మూర్తి:- అదే చివరకు, లోక మూతిని అడిస్తున్నట్లయింది.

శ్రీ రామచంద్రారెడ్డి - తుంగభద్ర ప్రాజెక్టు నిజంగా ఆంధ్రులో రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటానికి ప్రారంభింపబడింది.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి:- ఒక్క రాయలసీమకేనా? బళ్లారికోసం కూడాను.

శ్రీ రామచంద్రారెడ్డి:- అప్పుడు బళ్లారి రాయలసీమలో భాగమే.

డా॥ జెరి కొన్ని [illegible] తుం[illegible]

[illegible] కేవలం ఆంధ్రులదేనని ఆంధ్రులెవ్వరూ అనటం లేదు. ఈబిల్లులోనే దాని నిర్వహణకు ఒక ప్రత్యేక సంస్థ నియామకానికి ఏర్పాటు చేసినట్లుంటే బాగుండేది.

డా॥ కట్టు:-బిల్లులో 2 ఏళ్లపాటు అది అధ్యక్షుని అధికారం క్రింద ఉంటుందని, ఈలోగా ఆంధ్ర సైమారులు ఒప్పందం చేసుకోవచ్చునని సూచించాం.

డా॥ రామారావు:-రెండేళ్లు అనవసరం.

ఆస్తి అప్పుల విభజన శ్రీ వాంచూ సూచించిన పద్ధంగా సాగిపోతున్నదని డా॥ కట్టు, శ్రీ దేశముఖ్ వివరించారు. ఆంధ్రసభ్యులు కోరినటు ప్రత్యేక విచారణసంఘాన్ని వేస్తే, దానివలితం తరినితిళులు, లేనివాని హంగామాతప్ప వేరుండదని డా॥ కట్టు ఇలా అన్నారు: ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతున్నది, ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్మాణం సరిగా అవటానికి, క్షేమప్రాంతాల్లో సరిగా అభివృద్ధి జరగటానికి, వెనకటి విషయాలను విస్మరించి, మంచి అభివృద్ధి కార్యక్రమం తియారు చేసుకొని, డబ్బుకోసం కేంద్రాన్ని అడగండి. (శ్రీ దేశముఖ్ వంక నుందహాసంతో చూస్తూ) బాగా నె అడిగండి. సానుభూతితో మా అభ్యర్థన మన్నింపబడుతుంది. అంతేగాని 50 లేక 60 ఏళ్లనుంచి ఏమేమి జరిగిందో ఎందుకు కుళ్లగిస్తారు? ఇప్పుడు మద్రాసురాష్ట్రాన్ని పరిహారం ఇచ్చుకోమంటే ఎక్కడనుంచి తెస్తాగు గనక."

మద్రాసుపై చర్చ

మద్రాసురాష్ట్రం అప్పులో ఆంధ్ర రాష్ట్రానికి రు. 23040 వేలు ఎందుకు మినహాయించాలని, మద్రాసు నుంచి ఆంధ్రులను వెళ్లిపొమ్మని తమిళులు గెంటేయ్యలేదని, ఆంధ్రులే వెళ్లిపోతున్నారని తమిళ సభ్యులు వాదిస్తారని, ఈ మినహాయింపు ఆంధ్రులకు "ఉపకరించే ధనం"కాదు అని, అది లెక్కలను సరిపుచ్చటం మాత్రమేనని శ్రీ దేశముఖ్ వివరించారు. ఈ సందర్భంలో మద్రాసునగరంపైన జరిగిన చర్చను వివరించటం అవసరం. మద్రాసులో ఒక్కనియమం ఆంధ్రులు వుండరాదనిన రాజాజీ "దురాగ్రహుడు" అని శ్రీ లక్ష్మయ్య అన్నారు. తమిళ సభ్యుడు శ్రీ మునుస్వామి "తడితే రాజాజీని మేము తిట్టుకోటానికి అర్హులం కాని, ఈ ఆంధ్రులెవ్వరు తిట్టటానికి?" అన్నారు. దానికి లక్ష్మయ్య "జనక మీరాజాజీ మమ్మల్ని రావణునికి పోల్చారు" అని సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలుగువారు అరవవారు పరస్పర సంప్రదింపులతో రాజధానిని మద్రాసులో ఏర్పాటు చేసుకోవచ్చునని అనేకంటే తే మే అలా ఉత్తరువు చేస్తే బాగుండేదని, ఆంధ్రులు మద్రాసులో కొన్నాళ్లే ఉంటామన్నా, అది రాజధాని వలన [illegible] ఆంధ్రులు లెవ్వరూ అనలేదు. ఈబిల్లులోనే దాని నిర్వహణకు ఒక ప్రత్యేక సంస్థ నియామకానికి ఏర్పాటు చేసినట్లుంటే బాగుండేది.

డా॥ కట్టు:-బిల్లులో 2 ఏళ్లపాటు అది అధ్యక్షుని అధికారం క్రింద ఉంటుందని, ఈలోగా ఆంధ్ర సైమారులు ఒప్పందం చేసుకోవచ్చునని సూచించాం.

డా॥ రామారావు:-రెండేళ్లు అనవసరం.

ఆస్తి అప్పుల విభజన శ్రీ వాంచూ సూచించిన పద్ధంగా సాగిపోతున్నదని డా॥ కట్టు, శ్రీ దేశముఖ్ వివరించారు. ఆంధ్రసభ్యులు కోరినటు ప్రత్యేక విచారణసంఘాన్ని వేస్తే, దానివలితం తరినితిళులు, లేనివాని హంగామాతప్ప వేరుండదని డా॥ కట్టు ఇలా అన్నారు: ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతున్నది, ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్మాణం సరిగా అవటానికి, క్షేమప్రాంతాల్లో సరిగా అభివృద్ధి జరగటానికి, వెనకటి విషయాలను విస్మరించి, మంచి అభివృద్ధి కార్యక్రమం తియారు చేసుకొని, డబ్బుకోసం కేంద్రాన్ని అడగండి. (శ్రీ దేశముఖ్ వంక నుందహాసంతో చూస్తూ) బాగా నె అడిగండి. సానుభూతితో మా అభ్యర్థన మన్నింపబడుతుంది. అంతేగాని 50 లేక 60 ఏళ్లనుంచి ఏమేమి జరిగిందో ఎందుకు కుళ్లగిస్తారు? ఇప్పుడు మద్రాసురాష్ట్రాన్ని పరిహారం ఇచ్చుకోమంటే ఎక్కడనుంచి తెస్తాగు గనక."

రాజధాని—హైకోర్టు

రాజధాని తాలూకాలకు మయిన జిల్లా కావాలని, ఆంధ్రులే కోరారని హోంశాఖ ఉపమంత్రి శ్రీ బాలాజీ అన్నారు. రెండు వారు కోరారో చెప్పలేదు. అక్టోబర్ 1 నాడు కర్నూలే రాజధాని అని, అతర్వాతి ఆంధ్రులు ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చునని డా॥ కట్టూ తెల్పారు. ఇంకా ఇలా ప్రకటించారు: ఆంధ్ర శాసన సభ్యులు కర్నూలును నిర్మాయించారు. మేము ఒప్పుకున్నాం. కొనివారికి ఇష్టంలేకుంటే మార్చుకోవచ్చు. మళ్లున్నీ రాజధాని నిర్మాణంకోసం సహకరిస్తే అడిగినన్నవుడు మాత్రమే మేముజోక్యం పుచ్చుకుంటాము. వారికి రాజధానిని గురించి నిలకడ అభిప్రాయాలు లేకుంటే మీమనస్సుల్లో ఏముందో మాకు తెలియదు. ఒకసారి ఒకపట్టణం, ఇంకోసారి ఇంకొకపట్టణం కావాలని మీకు ఉంటే, మీకుమీరే అందుకు కావలసినధనం చూసుకోండి. మాకు సంబంధం లేదని చెప్పతాము."

హైకోర్టును గురించికూడా డా॥ కట్టు చెప్పారు. కోర్టులకు, కార్యాలయాలకు, ప్లీడర్లకు, జడ్జీలకు అందరికీ వసతులు కావాలని అన్నారు. రాజధానిలో ఉండే మంత్రులు ప్రజలదగ్గరకు వస్తారుకాని, జడ్జీలు ఎక్కడికి పోరు, ప్రజలే వారిదగ్గరకు వెళ్లాలి. అందువల్ల మంచిసౌకర్యాలు అవసరం అందువలన హైకోర్టు మద్రాసులోనే మూడేళ్లుంటుంది. ఈలోగా కావాలనుకుంటే అంధ్రదేశంలోనే హైకోర్టును పెట్టుకోవచ్చు అని డా॥ కట్టూ చెప్పారు.

నూటికి 60 వంతులు కోర్టు ఖర్చులు ఆంధ్రులనుంచి అవుతుండగా హైకోర్టు మద్రాసులో ఉంచటమేమని డా॥ జైనూర్య ఆక్షేపించారు. ఇంతకూ ఆంధ్రలో శాంతియుతపరిస్థితులు ఉండవనే అనుమానంతో, హైకోర్టును మద్రాసులోనే ఉంచుతున్నారని డా॥ జైనూర్య విమర్శించారు. శ్రీ యం. ఆర్. కృష్ణ, ప్రజలకు ప్రభుత్వానికి తిరుచు అడ్వొకేట్ జనరల్‌తో పని ఉంటుందని, అలాంటప్పుడు హైకోర్టు అందుబాటులో ఉండకపోవటం అన్యాయమని అన్నారు.

రాజధాని — స్థిర కాష్ఠజల సమృద్ధి కలిగినచోట ఉండాలని, ఇవన్నీ కర్నూలులో ఉన్నయ్యని శ్రీ శేషయ్య సమర్థించారు. "గంగానన్నా కట్టు. నం—తుంగానదం" అని పెద్ద లన్నట్లు రాజధాని తుంగభద్ర తీరాన ఉండటం శ్రేయస్కరమని శ్రీ గంగాధరశివ అన్నారు. రాజధాని, శ్రీబాగ్ ఒడంబడికప్రకారం రాయలసీమలో నే ఉండాలని వీరన్నారు. కోస్తా ఆంధ్రులు రాయలసీమవారిని అన్యాయం చేస్తారేమోనని కాబట్టి బిల్లులో నే రాయలసీమకు రక్షణ ఏర్పాటు చేయాలని శ్రీ పెడి లక్ష్మయ్య అన్నారు. రాయలసీమ సభ్యులంతా, శ్రీ బాగ్ ఒడంబడికను బిల్లులో చేర్చి ఉండాల్సిందనన్నారు. రాయలసీమవారు కోవాలన్నారు కాబట్టి కర్నూలులో తాత్కాలికి రాజధాని ఏర్పాటు చేయబడిందని శ్రీ కందాళ సుబ్రహ్మణ్యం చెప్పారు. విశాఖపట్నం అన్ని విధాలా మేలైన పట్నమని, అక్కడ తాత్కాలిక రాజధానిని ఏర్పాటు చేస్తూ అధ్యక్షుడు ఉత్తరువు చేయాలని శ్రీ రాజగోపాలరావు కోరారు. మద్రాసు శాసనసభలో కర్నూలు పట్ల ఆంధ్ర సభ్యులు వ్యతిరేకులని తేలింది కాబట్టి ప్రభుత్వం కర్నూలు నిర్ణయాన్ని మార్చాలని డా॥ రామారావు కోరారు. రాయలసీమవారికి కోస్తా జిల్లాలవారు చేసిన అన్యాయాలూ లేవు — వారికి అనుమానం ఉండాల్సిన హేతువూ లేదు—ఇక్కడ కొందరు కోస్తాజిల్లాల వారిపైన లేనిపోని అపోహలు ప్రకటించటం అన్యాయం — అని శ్రీ యస్. వి. యల్. నరసింహం పిల్లడించారు.

అసలు రాజధాని, హైకోర్టులను వెంటనే హైదరాబాదుకు మార్చుకోటం శ్రేయస్కరమని శ్రీ హరిశ్చంద్ర హెడా (హైదరాబాదు) చెప్పారు.

అ వీ - ఇ వీ

ఈ చర్చలో, డా॥ కట్టు తెలియజెప్పిన అవసరాలను దాటి ఏ భాషా ప్రాంతం వారు ఆ భాషా రాష్ట్రనిర్మాణానికి, వారివారి ప్రాంతాల కోసం వాదించారు. ఆంధ్రా దక్షిణాదిన భాషా రాష్ట్రాల విషయమే ఆలోచిస్తున్నారు కాని, పంజాబీ రాష్ట్రం విషయం ఆలోచించటం లేదని సర్దార్ హుకుంసింగ్ భావించారు. చర్చలో కొన్ని "అప్రస్తుత ప్రసంగాలు" కూడా లేకపోలేదు. శ్రీ పెడి లక్ష్మయ్య, కృష్ణదేవరాయలు ఆంధ్రరాజని ఆంధ్ర భోజుడని అనగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అతడు కన్నడ రాజు అన్నారు. కాదు అతడు మళయాళపు రాజని, అతడి అసలుపేరు కృష్ణమీనన్" అని శ్రీ పుణ్నోస్ అన్నారు. భాషా రాష్ట్రాలంటే తమకు వ్యతిరేకతగా ఇవంతేదని, కాంగ్రెసువారు భాషా రాష్ట్రాల తీర్మానం చేసిన రోజు భారత చరిత్రలో చాలా దుర్దినమని ఆచార్య కృపలాని అన్నారు. శ్రీ కృపలాని ఇంకా ఇలా అన్నారు: "తీరా ఒక విద్యార్థిని [illegible] పోయిందా? ప్రేమ పు[illegible]! అంది దీనంగ."

శేఖరానికి దేవప్రియ మాటలు వింటుంటే ఎంతో ఆశ్చర్యం కల్గింది.

"నిజమే- ప్రేమకు ధనానికి సంబంధం ఎక్కడ" అనుకున్నాడు శేఖర్!

"ధనము ఆశ వుందని వన్ను ఆదుర్దాగ్రస్తుడికి కట్టబెట్టారు, అమ్మ నాన్న వాళ్ళు. కాని నా హృదయాన్ని అతని వశం చేయగలరా?

నీవంటి వుత్తమునికి, భార్యను కాకుండ పోతారేగాని, వేరే ఏమి చేయగలరు? యింతకాలంనుంచి నా జీవితమంతా నాశనమైపోయింది. కోరికలన్నీ నశించిపోయాయి. హృదయం మోడువారిపోయింది. యౌవనమంతా మంట కలిసిపోయింది. ఏదో బ్రతుకుతున్నాను" అంది కంట తడి పెడుతూ. అతను ఆమె దుఃఖాన్ని చూడలేకపోయాడు. ఆమెను తన రెండు చేతుల్లోకి తీసుకున్నాడు: తనహృదయానికి హత్తుకున్నాడు. ఆమె పసిపిల్లలా అతని కౌగిట్లో కందు మూసింది.

"దేవప్రియ నా సొమ్ము-ఆమె పేన సర్వాధికారాలు నావి. ఆమె నా జీవితంలో భాగం. అసలు ఆమే- నేను, నేనే-ఆమే. మా శరీరాలు మాత్రమే వేరు. మా ఆత్మలు రెండు ఒక్కటే భేదం లేదు. ఆత్మ నిత్యమైంది. శాశ్వతమైంది. యుగయుగాలు నిలచి వుండేది. అలాగే మా ప్రేమకూడ....." అని అనుకున్నాడు. 'అతని కౌగిట్లో ఆమే స్వర్గసుఖాలు అనుభవిస్తూంది. ఏవో దివ్య లోకాల్లో రాజహంసలాగ, విహరిస్తున్నట్లు భావించింది.' శేఖరం ఆమెను తన కౌగిలినుంచి వదిలాడు. కాని ఆమె కండ్లు మూసుకొనే వుంది. స్పృహ లేదు. ఆమెను సీటు మీద పడుకో బెట్టాడు. తన దస్తీతడిసి ఆమెముఖం తుడిచాడు. ఆమె కండ్లు తెరిచింది. అతనిప్రాణాలు కుదుటబడ్డాయి. "అమ్మయ్యా...!" అని నిట్టూర్చాడు.

ఆమెవైపు అలాగే చూస్తూన్నాడు. ఆమె చంద్రబింబంవంటి ముఖం తళతళ మెరిసిపోతోంది. ఆమె అందమైన కనుబొమలమధ్యన వున్న తిలకం-దోండపండువంటి ఎర్రని పెదవులు ఒకదాన్నొకటి చక్కిరిస్తున్నట్టు తోచింది. ఆమె చిన్నముంగురులు చల్లనిగాలికి హాట్యం చేస్తున్నాయి నుదిటిపైన.

శేఖరం తల కిటికీలోకి తిప్పకున్నాడు. బహుశేషక్షణం తీక్షణచంద్రుడుతూర్పుదైపు అప్పుడేవుదయిస్తున్నాడు. భార్య ప్రపుల తొమిరపుచ్చాలా నిప్పారిన ముఖంతో, కండ్లల్లో మెరిసింది. "యింతికాలమునుంచి తనను దైవంగ పూజిసు తనతో జీవితయాత్రి సాగిస్తున్నా ఆమెకు తాను 'ఎంతో అపచారం చేశా' నను కున్నాడు. ఆమెతో తనకు జరిగిన వివాహం. ఆమె ధరించిన పసుపుపుట్టలు-కళ్ళనా పుబొట్టు, కాళ్లపారాణి వరుసగ గుర్తు వచ్చాయి.

వివాహంలో బ్రాహ్మణులు చదివిన మంత్రాలు, అగ్ని సాక్షిగ తాను నూతిధారణ చేస్తు చేసిన ప్రమాణం-అప్పగింతలు క్రమంగా జ్ఞాపకంవచ్చాయి. అవన్నీ గుర్తువచ్చే అప్పటికి అతని హృదయం ఎంతో బాధపడ్డది. కంఠమంట నీరుతిరిగింది. "దేవప్రియ పరాయిస్త్రీ- వివాహిత- కనుక ఆమెతో తన సంబంధం తప్పు" అనుకున్నాడు.

"కాదు దేవప్రియ నీ సొమ్ము. ఆమే నీ హృదయంలో హృదయం. ఆత్మలో ఆత్మ- ప్రాణంలో ప్రాణం. ఆమెకునీకు భేదంలేదు. మీ శరీరాలే వేరు. మీ యిద్దరికి వాళ్ళు మెరపచేశారే, బంతిపూలదండలతో వివాహం జరిగింది, అదే పవిత్రమైన వివాహం. నిజమైన వివాహం." అని ఎవరో తనకు ప్రభోధము చేస్తున్నట్లు తోచింది. తన చుట్టుచూచాడు, ఎవరు లేరు. దేవప్రియ కండ్లుమూసుకొ నేవుంది. రైలు అలుపులేకుండ పరుగెత్తుతోంది.

తన తల లోపలికి తీసుకున్నాడు. మళ్ళీ ప్రపుల్ల శాంతివదనంతో కండ్లల్లో మెరిసింది. తాను బయలు దేరుతూ వున్నప్పుడు "భద్రముండి రైలుప్రయాణం" అంటూ సాగనంపిన దృశ్యం గుర్తువచ్చేప్పటికి అతని హృదయం, ఎంతో కల్లోలపడసాగింది.

"దేవప్రియా?" అని అప్రయత్నంగ పిలచాడు.

"ఏం శేఖరం పిలచావా?"

"అవును"

"ఎందుకూ?"

"నేను చేసినపని తప్పుకాదూ?"

"తప్పా! ఎవరంటారు?"

"సంఘం"

"ఈ కట్లు సంఘమేనా?"

"ఔను"

"ఈ సంఘం, కొందరు స్వార్థపరులచేత నిర్మింపబడ్డది. దీన్నిగూచి భయపడాల్సినపని లేదు. మనప్రేమ పవిత్రమైంది. మన ఈ పవిత్రప్రేమను తప్పు" అని చెప్పటానికి ఎవరికి సంబంధం లేదు.

"నీ-నాదృష్టిలో కావచ్చు కాని భగవంతుడు మన ఈ సంబంధాన్ని మెచ్చుకుంటాడా?"

"భగవంతుడు దయామయుడు. మనల్ని తప్పకుండ హర్షిస్తాడు. అతని దృష్టిలో అంతా సమానమే. ఈ ప్రపంచంలోని ప్రతి అణువువిూద ఆయన కరుణతో ప్రేమ. నీకు అభయం అవసరంలేదు. నేను నీ బాన్ని-నీవు నా వాడివని తెలిసేందా?" అని అంది. అంతలో, మిన్నువిరిగి మీదపడ్డట్టు వచ్చుడైంది.

శేఖరానికి తెలివివచ్చేప్పటికి కిందపడివున్నాడు. ఎటుబట్టినా కోలాహల ధ్వనులు వినబడ్డాయి. ఆనప్రక్కన దేవప్రియ లేదు. అటు-ఇటు చూచాడు. ఆ పుట్టుమచ్చ మళ్ళీ కళ్లల్లో మెరిసింది. "దేవా.....!!!" అని పిలచాడు. సమాధానం రాలేదు. ఆ ప్రశాంత వాతావరణంలో తన మాటలు మళ్ళీ ప్రతిధ్వనిస్తూ తన్నే వెక్కిరిస్తు వున్నట్లు తోచింది. అతని హృదయం క్షోభనులో సముద్రంలాగా, ఆవేదనతో పొంగి పొరలింది. ఇక అక్కడ నిలుచోలేక పోయాడు. తన దురదృష్టానికి ఎంతో బాధపడుతూ, బరువైన హృదయంతో వెళ్ళిపోయాడు.

పుట్టి ముచ్చ

(7-వ పేజీ తరువాయి)

నల్లాళు. ఏనిలలో బురదనీరంతో వాకిళ్ళు రంగించుకోళాళు. నేను ఏడ్వాను. మీ నూనయ్యతో చెప్తుతాను' అని బెదిరించాను నీవు నా గడ్డంపట్టుకొని బ్రతిమాలావు జ్ఞాపకముందా?"

"వుంది"

"తంగేడిపూలు - కట్లపూలు - తేలు గంధిపూలు తెచ్చి నాతల్లో తురిమావు. నన్ను చెప్పవద్దని బ్రతిమాలావు. జ్ఞాపకంరావటంలా?"

"ఔను."

"నీవు చదువుకోకుండ, అల్లరిపిల్లతో కృష్ణానదివెంట కొండల్లో అడివుల్లో తిరుగుతూవుండేవాడివి. మనచలమయ్య మాస్టారు నిన్ను కొట్టారు. నీకు కోపం వచ్చి కృష్ణానదిలో పడతానన్నావు. నేను వద్దని బ్రతిమాలాను. కోపంతో నీవు ఆ ఇసుకతిన్నెలమీద ఇసుకంత నా నెత్తినపోశావు. కాదూ?"

"పోశాను."

"తప్పు తడిమించుజేవా-నీ కాళ్లు పట్టుకుంటాను." అని చెప్పావు. నేను ఏడుస్తూవుంటే.

"నిజమే" అని, మరల ఆ సంగతులు అన్ని యింక జ్ఞాపకమున్నాయే?"

"ఆ రోజులు-నా జీవితంలో మరచిపోతానా శేఖర్?"

"ఆ రోజులు ఎంతో సంతోషదేనా"

"కనుకనే భారత కాపురం ఏమన్నాడో తెలుసా?"

"ఏమన్నాడు?"

"కతికాలము మేలు-వచ్చుకాలము కంటెన" అని

"ఎంత తెలివి గలదానివయ్యావు జేవా! భారతంకూడ దదివినట్టుంది?"

"భారతంవంటి పవిత్ర గ్రంథం చదువకుండ వుంటానా? అని, మరల "ఓనాడు మనం కృష్ణానది నిండుగ రెండుగట్లు తెగేట్టు ప్రవహిస్తూవుంటే, చాలా రాత్రిదాక పన్నెల్లో కృష్ణమ్మ తల్లి మధుర గీతాలను ఆలాపిస్తూ కూర్చున్నాం. అంతలో మా నాన్న వాళ్లు మనల్ను వెతుకుతూవచ్చారు. కొప్పడ్డారు. గుర్తు వస్తుందా?"

"అవును గుర్తువుంది."

"నీవు ప్రతినిత్యం మన పూరిదగ్గర ఉన్న పాడుపడ్డ జేవాలయానికి పోయేవాడివి. అక్కడవున్న రాతిబ్రిగహాలను చూస్తూవుండే వాడివి. అంతలో నేను వచ్చేదాన్ని. నన్ను చూచి ఆ గుడిమంటపమెక్కి వాడివి. నేను కిందికి రమ్మని బతిమాలేదాన్ని, నీవు రానుఅంటూ వుండేవాడివి. నేను కోపంతో వెళ్ళిపోతుండేదాన్ని. వెనుక నుంచి వచ్చి నా బుజాలు పట్టుకునే వాడివి. నన్ను ఆ గుళ్లోకి తీసుకపోయేవాడివి. అక్కడవున్న రాతిబొమ్మలన్ని మాపేవాడివి. అందులో సీతారాము లక్ష్మణులు తిల్లిదండ్రులను వదలి అరణ్యానికి పోతూవున్న దృశ్యాన్ని చూచి ఎంతో జాలిపడుతూవుండే దాన్ని. గుర్తులేదూ?"

"వుంది" కాని "మా అయనగారు ఏంచేస్తూవుంటారో? చెప్పవేం?" అన్నాడు శేఖర్.

"దొరలు ఏంచేస్తారు. తింటారు. కార్లమీద తిరుగుతారు."

"ఏంఉద్యోగం చెయ్యటంలా?"

"వారికి ఏ ఉద్యోగం చేయాల్సిన అవసరంలేదు. కావల్సినంత ఆస్తి వుంది."

"ఇంకేం హాయిగా సుఖపడుతోండవచ్చు."

"నీవు ఆ మాటే అంటున్నావా శేఖర్? ధనంతో జీవితానికి ఆనందం కలుగుతుందా? సంతోషం లభిస్తుందా? ప్రేమ అవసరంలేదూ? పేదలు-మిద్దెలు-చిరలు-నగలు-ధనము వుంటే సరిపోతుందా? ప్రేమ అవసరంలా? తిలిత్తండ్రి ఏ ముర్రుల్లో బలవంతాన పు[illegible] సక్తటంచి, పెళ్లి [illegible] పోయిందా? ప్రేమ పు[illegible]! అంది దీనంగ."

శేఖరానికి దేవప్రియ మాటలు వింటుంటే ఎంతో ఆశ్చర్యం కల్గింది.

"నిజమే- ప్రేమకు ధనానికి సంబంధం ఎక్కడ" అనుకున్నాడు శేఖర్!

"ధనము ఆశ వుందని వన్ను ఆదుర్దాగ్రస్తుడికి కట్టబెట్టారు, అమ్మ నాన్న వాళ్ళు. కాని నా హృదయాన్ని అతని వశం చేయగలరా?

నీవంటి వుత్తమునికి, భార్యను కాకుండ పోతారేగాని, వేరే ఏమి చేయగలరు? యింతకాలంనుంచి నా జీవితమంతా నాశనమైపోయింది. కోరికలన్నీ నశించిపోయాయి. హృదయం మోడువారిపోయింది. యౌవనమంతా మంట కలిసిపోయింది. ఏదో బ